641) మాళవిగౌళ

ప॥ ఏమని చెప్పఁగవచ్చు నీసంతోషపుబుద్ధి । నామము శ్రీకృష్ణుడట నారాయణునికి ॥

చ॥ జనని దేవకిదేవి జనకుడు వసుదేవు- । డనఘుడైనయట్టి ఆదిమూర్తికి ।
ఘనలోకరక్షణ కంసుమామగండమును । తనకు గారణమట దైవశిఖామణికి ॥

చ॥ పుట్టినది మథుర పెంపుడుజోటు రేపల్లె । వొట్టినెమాయలపురుషోత్తమునికి ।
పట్టినపాండవపక్షపాతము కౌరవవైర- । మిట్టి వ్రాతఫలమట యీశ్వరేశ్వరునికి ॥

చ॥ గోవుల గాచేదియు గొల్లెతల బొందేదియు । ఆవేళ గుణము యీయచ్యుతునికి ।
శ్రావణబహుళాష్టమి చంద్రోదయము రోహిణి । కావింప జన్మమిదివో శ్రీవేంకటపతికి ॥